నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023
RANGAREDDY

# నేడు రామన్న రాక

షాద్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటన

రూ.270కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు

షాద్‌నగర్ మార్కెట్ యార్డులో భారీ బహిరంగ సభ



'రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గురువారం జిల్లాకు రానున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం రూ.270 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంత్రులు సబితారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పట్నం మహేందర్ రెడ్డితోపాటు జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. అనంతరం షాద్‌నగర్ మార్కెట్ యార్డులో నిర్వహించే భారీ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించనున్నారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

-రంగారెడ్డి, అక్టోబర్ 4(నమస్తే తెలంగాణ)

8



మహిళా సంఘానికి చెక్కు అందజేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

ఇక్కడిస్తున్న హామీలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతలేవెందుకు..

అక్కడ ఇవ్వకుండా, ఇక్కడ ఇస్తానంటే నమ్మడం ఎలా..

3 గంటల విద్యుత్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా.. 24గంటలిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించాలి

ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కృషితో మారిన కొడంగల్ రూపు ..

మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిని ప్రోత్సహించాలి

ఆరోగ్య శాఖ మాత్యులు హరీశ్‌రావు

కోస్గి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విద్యుత్ లైట్ల కాంతిలో కొత్తూరు నూతన పురపాలక కార్యాలయం

# ఇక్కడ ఇంటింటికీ నీళ్లు.. పక్క రాష్ట్రాల్లో కన్నీళ్లు

సెంటర్ స్ప్రెడ్‌లో..



సభకు హాజరైన జనం



బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

**తెలంగాణలో ఇంటింటికీ నీళ్లు** అందుతుంటే పక్క రాష్ట్రాల్లో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం కోస్గి మున్సిపాలిటీలో రూ. 5.50కోట్లతో నిర్మించిన 50పడకల ఆసుపత్రి నూతన భవనాన్ని మంత్రి మహేందర్‌రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నదన్నారు. అత్యధిక నిధులతో ప్రగతి పనులు చేపట్టడంతో నియోజకవర్గ రూపురేఖలే మారిపోయాయన్నారు. వ్యవసాయానికి 3గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని రేవంత్‌రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇస్తున్న ఎన్నికల హామీలు .. ఆ పార్టీ పాలిత ప్రాంతాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అక్కడ అమలు చేయని పథకాలను ఇక్కడ అమలు చేస్తామంటే నమ్మడం ఎలా అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు.

-కొడంగల్, అక్టోబర్ 4

# అన్ని వర్గాలకు పెద్దపీట

7లో..

ఇంటింటికీ తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే

దసరా కానుకగా ఏటా బతుకమ్మ చీరలు అందిస్తున్న ప్రభుత్వం

రైతుబంధు, రైతుబీమా పథకాలతో అన్నదాతలకు మేలు

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్పోర్ట్ కిట్స్ అందజేత

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి

చేవెళ్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

బతుకమ్మ చీరలు, స్పోర్ట్ కిట్స్ పంపిణీ చేసిన మంత్రి

పాల్గొన్న ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య



మొయినాబాద్ : రెడ్డిపల్లిలో మహిళలకు చీరలు, పింఛన్ పత్రాలను అందిస్తున్న మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

# పురుష ఓటర్లే అధికం

ఓటరు తుది జాబితా విడుదల

జిల్లాలో మొత్తం 33,56,056 మంది ఓటర్లు

పురుషులు 17,38,994 .. స్త్రీలు 16,15,876..

అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 6,98,154 మంది ఓటర్లు

అత్యల్పంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో 2,25,524 మంది..

కొత్త ఓటర్లు 1,56,382 మంది

8

